క్లుప్తంగా

సబ్ డిపోలు ఏర్పాటు చేయాలి



తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జి.మాడుగుల: మండలంలో వంజరి పంచాయతీ గాలిపాడు,పద్మాపురం గ్రామాల్లో సబ్ డిపోలు ఏర్పాటు చేసి, గిరిజనులకు రేషన్ సరఫరా చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, గిరిజన ఐక్యవేదిక సహాయకార్యదర్శి కొండపల్లి మత్స్యరాజు,మండల అధ్యక్షుడు వెంకట రావు బంగార్రాజు,రాజు ప్రవీణ్‌సాయి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యక్రమంలో బుధవారం తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డేవిడ్‌రాజ్‌కు వారు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లో సబ్ డిపోలను ఏర్పాటు చేయాలని, నిలిపివేసిన పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల నిండిన వారందరికీ ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ములకాయపుట్టు, గాలిపాడుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజ్‌మా విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న నాయకులు

గూడెంకొత్తవీధి: మండలకేంద్రం గూడెంకొత్తవీధిలో మంగళవారం రాయితీపై రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్ర, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, మాజీ జెడ్పీటీసీ నళిని, ఎంపీటీసీలు నాగమణి, రాజేశ్వరి, నేతలు కొండలరావు, శేఖర్, ఏవో గిరి బాబు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతులు

గూడెంకొత్తవీధి: జాతీయ రహదారి 516ఈ విస్తరణ కారణంగా భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని పెదలవస గ్రామస్తులు తహసీల్దారు అన్నాజీరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తొలగించిన గ్రంథాయ భవనాన్ని అదే స్థలంలో నిర్మించాలని, పెదచెరువులో కల్వర్ట్,మార్కెట్ దిగువవీధిలో రచ్చబండ, బోర్‌వెల్ నిర్మించాలని కోరారు.

'ఆయుష్మాన్ భారత్'ను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

అడ్డతీగల: ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాను ప్రతి ఒక్కరూ తెరుచుకుని ఆ సేవలు ఉపయోగించుకోవాలని అడ్డతీగల సీహెచ్‌సీ సూపరింటెండెంట్ పండా సతీష్ తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకంపై అడ్డతీగల సీహెచ్‌సీలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలన్నారు. తద్వారా యూనిక్ ఐడీనిఉపయోగించుకొని దేశంలో ఎక్కడైనా వైద్యం చేయించుకోవచ్చన్నారు.

గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ



బైలుకించంగిలో పరిశీలిస్తున్న జయరాం, సీతామహాలక్ష్మి

చింతపల్లి: మండలంలో మారుమూల గ్రామాల అభివృద్ధికి వార్షిక కార్యాచరణ ప్రణాళికలు తయారీ చేస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి జయరాం తెలిపారు. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా చౌడుపల్లి పంచాయతీ పరిధిలో గల బైలుకించంగి లో అభివృద్ధి వనరులను గుర్తించి, అవసరాలకు తగినట్లుగా ప్రణాళికను తయారు చేసేందుకు ట్రాన్సిట్ వాక్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 వరకూ మండలంలో గుర్తించిన 31 గ్రామాల్లో ఈ వార్షిక కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతా మహాలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



నిను మరువలేం రాజన్నా

వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

పేదల పెన్నిధి... రైతు బాంధుడు...అపర భగీరథుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి సేవలు మరువలేమని వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మంగళవారం విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వస్త్రాలు, పండ్ల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



కూనవరంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



డుంబ్రిగుడలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇందుకూరుపేటలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి



హుకుంపేటలో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అరకు ఎంపీ తనూజరాణి, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



పెదబయలులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చవిటిదిబ్బలులో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గంగవరంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీపీ, జెడ్పీటీసీ



అడ్డతీగలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు



రాజవొమ్మంగిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

హుకుంపేట: గిరిజన పక్షపాతి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అరకు ఎంపీ తనూజ రాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మంగళవారం మండల కేంద్రం హుకుంపేటలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన వైఎస్ వర్ధంతిలో వారు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ కూడా రాజుబాబు, వైస్ ఎంపీపీ గంజాయి సుశీల, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవిప్రసాద్, మండల గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, పార్టీ మండల ఉపాధ్యక్షు దు వెంకట్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు అందరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మరియాదాస్, జెడ్పీటీసీ గుజ్జా విజయ అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, సర్పంచ్‌లు కారం పార్వతి, తెల్లం నిరోషా, నూపా వెంకన్నబాబు, మండల కార్యదర్శి భరతమూర్తి, మాజీ డైరెక్టర్లు దీకొండ గంగాధరరావు, అరవా వెంకట రామారావు, మహిళా ఉపాధ్యక్షురాలు కొమ్మాని సునీత, నాయకులు కె.మోహన్‌రావు, ఎస్.పాపారావు, ఎస్.సత్యనారాయణ, మడకం పూర్ణ, వాసం శ్రీను, సీహెచ్.లక్ష్మణరావు, ఎం నర్సింహరావు, కె.వీర్రాజు, కె.శ్రీను, పి.వీరబాబు, శివరాం, టి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పరశురామ్ ఆధ్వర్యంలో డుంబ్రిగుడలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూడు రోడ్ల జంక్షన్ నుంచి ర్యాలీ నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శెట్టి ఆనంద్, లలిత, ఎంపీటీసీ బి.రామరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కె.హరి, సర్పంచ్‌లు గుమ్మ నాగేశ్వరావు, వై.సుబ్బారావు, వంతాల వెంకటరావు, రామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎం .శ్రీరాములు, మండల మహిళ అధ్యక్షురాలు బంగురు శాంతి, పార్టీ మండల ఉపాధ్యక్ష, కార్యదర్శులు గణపతి, బి.లీలరాణి, మఠం శంకర్, రామునాయుడు, నాయకులు సింహాచలం, కృష్ణారావు, లీగల్‌సెల్ మాజీ అధ్యక్షుడు మురళీపట్నాయిక్, విజయదశమి తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు అన్నారు.పెదబయలులో మంగళవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదకోడాపల్లి,లక్ష్మీపేట, రాయిమామిడి పంచాయతీల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయా పంచాయతీ నాయకులు నివాళులర్పించారు. వైఎస్సార్ పార్కు నుంచి ప్రధాన రోడ్డు వరకూ జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఉపాధ్యక్షులు పల్టాసింగి విష్ణుమూర్తి,పార్టీ సీనియర్ నాయకులు సందడి కొండబాబు,సర్పంచ్‌లు రవిశంకర్, కృష్ణారావు,లోహితాస్, మత్స్యరాజు,తెరవాడ వెంకటరావు,మాజీ ఎంపీటీసీలు పోయిభ కృష్ణారావు,రామన్నపడాల్,వంతాల అప్పారావు, కామేశ్వరరావు,పార్టీ నాయకులు వంతాల రామారావు,కూడ రాజారావు,బొండా కర్యాపురాజు, పూర్ణయ్య, సీకరి సన్యాసిదొర,కిముడు చిట్టిబాబు, నాగంనాయుడు, అన్నపూర్ణ,23 పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదబయలు: స్థానిక అంబేడ్కర్ పార్కులో రాజన్న విగ్రహానికి వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొంటా సూర్యనారాయణ,తలారి చంద్రమ్మ,మాజీ సర్పంచ్‌లు పాంగి సింహాచలం,కొర్రా అనిత, నాయకులుధనలక్ష్మి, నవీన, సూరయ్య, రూడ లక్ష్మణరావు, కనకరాజు, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామ జంక్షన్‌లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు, నాయకులు కరణం కనకరాజు, బి.రమేష్, గేదెల అబ్బాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆవరణలో పార్టీ మండల అధ్యక్షులు యెజ్జు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీ రత్నం, రంపచోడవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాతపూడి ప్రకాశ్ తదితరలు వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కె.గంగాదేవి, సర్పంచులు రామలక్ష్మి, కె.లక్ష్మి, మరిడమ్మ కామరాజు, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు పాయం వెంకటేశ్వర్లు, సంకురు దొర, నాయకులు అప్పారావు, సుబ్రహ్మణ్యం, రామకృష్ణారెడ్డి , వై.రామకృష్ణ , చిట్టిబాబు, మడకం చంద్రరావు , చిన్నాలదొర తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ సమన్వయకర్త గొంప కొండబాబు యాదవ్ ఆధ్వర్యంలో పిడతమామిడి గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్ ,పెద్ద , లోవరాజు తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అడ్డతీగల: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్,జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు,ఎంపీపీ బొడ్డపాటి రాఘవ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధికి బాటలు వేసిన వైఎస్సార్ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిపోతారని పలువురు తెలిపారు.

సీలేరు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీటీసీ సాంబమూర్తి తదితరులు ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు వెంకటరావు, బుజ్జి,బలరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారే శ్రీనివాస్, అప్పారావు, సత్తిబాబు, టీడీపీ నాయకుడు బొర్రా కృష్ణ, వల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యపడాల్, పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు,పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. చింతపల్లి పాత బస్టాండ్ జంక్షన్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి,సర్పంచ్ దురియా పుష్పలత,చింతపల్లి,చౌడుపల్లి,పెదబరడ గొందిపాకుల ఎంపీటీసీలు జయలక్ష్మి, నాగలక్ష్మి, లువ్వాబు మీనాకుమారి, లోవరాజు, మోహన్ రావు, రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోరి రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జల్లి హలియా రాణి, మాజీ ఎంపీపీ మచ్చమ్మ,మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారావు, కో ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, పార్టీ నాయకులు గంగన్నపడాల్,కరుణానిధి,సింహాచలం,పరమేశ్వరరావు,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలకేంద్రం జీకే వీధిలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, వైస్ ఎంపీపీ దేముడు, సర్పంచ్‌లు,సుభద్ర,రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు దావీద్, పార్టీ నేతలు అరుణ్,శ్రీరాములు, బాబి,అంజి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ మండల కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లువ్వాసింగి ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, చిట్టిబాబు, సర్పంచ్‌లు ఐసరం హనుమంతరావు, కిముడు రాంబాబు, కొర్ర రవని, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సీతారాం నాయుడు, జిల్లా కార్యదర్శి పండన్న, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ యూత్ జిల్లా అధ్యక్షుడు గబ్బాడి శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు వలసయ్య, నీలమ్మ, వరలక్ష్మి,బాలయ్యపడాల్, మణి, ఉపసర్పంచ్ మురళి, లక్ష్మీనాయుడు, వెంకటరావు, నాగంనాయుడు, కొండబాబు, మత్స్యకొండబాబు, బంగార్రాజు, భగవాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మారేడుమిల్లిలో పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ గొర్లె అనిల్ (బాబి)లు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మోతుగూడెం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం పొల్లూరు,మోతుగూడెంలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. సర్పంచ్ ఆకేటి సీత, ఉప సర్పంచ్ మీనా సుజాత, పార్టీ నాయకులు పారపల్లి పార్వతి, వేపకాయల శ్రీను, వేగిరాజా, రామశివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని నల్లగొండలో వైఎస్సార్ సీపీ నాయకులు నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జెడ్పీటీసీ వారా నూకరాజు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, పార్టీ మండల అధ్యక్షుడు బి.అప్పారావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జె.రాజులమ్మ, సర్పంచ్ రాజకుమారి, యువజన విభాగం సంయుక్త కార్యదర్శి పి. అచ్యుత్, నియోజకవర్గ బూత్ స్థాయి కన్వీనర్ పొట్టిక పోతురాజు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, సర్పంచ్‌లు కోడా రాజుబాబు, కిముడు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, గాడి అచ్చిరాజు, రామ్మూర్తి,జయమ్మ, పిట్ల గాంధీ, చంటి,తిరుపతి గంగరాజు పాల్గొన్నారు.

ఎటపాక: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎటపాక మండలంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. చోడవరంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర సంయుక్తకార్యదర్శి మంత్రిప్రగడ నర్సింహారావు ఆధ్వర్యంలో రాజుపేటలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల ముఖ్య నేత ఆకుల వెంకటరామారావు, జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత,సర్పంచ్‌లు పొడియం నాగమణి, ఆదినారాయణ,కృష్ణ, ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, కురినాల వెంకట్,రాంబాబు,ఎనమోలు రమేష్, రవి, శ్రీనివాస్, కృష్ణబాబు, మహేష్, మణి, నాగేశ్వరావు, అప్పలరెడ్డి, శ్రీనివాసరావు, నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చింతూరులో ఘనంగా నివాళులర్పించారు. మెయిన్ రోడ్ సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు వైఎస్ ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, సర్పంచ్‌లు కారం కన్నారావు, అగరం సుబ్బలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జిక్రియా, పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ, ఖాదర్‌షరీఫ్, రాంప్రసాద్, రాంబాబు, మహేష్, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని గ్రామగ్రామానా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. రాజవొమ్మంగి గాంధీబొమ్మ సెంటర్‌లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు చప్పా చంద్రరాణి, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, నాయకులు బొడ్డు వెంకటరమణ, నాగులాపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, దాసరి నాగేశ్వరరావు, అడ్డబోయిన నూకరాజు తదితరులు పాల్గొన్నారు. చెరకుంపాలెంలో సర్పంచ్ నాగేశ్వరరావు, జడ్డంగిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

అనంతగిరి(అరకులోయటౌన్): మండల కేంద్రం అనంతగిరిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీటీసీ మిధుల, అశోక్, తవిటి నాయుడు, కో ఆప్షన్ సభ్యుడు మదీనా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాములమ్మ, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



సీలేరులో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చింతపల్లిలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యపడాల్, గణబాబు



జీకే వీధిలో నివాళులర్పిస్తున్న నాయకులు



జి.మాడుగులలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మత్స్యకొండంనాయుడు



మారేడుమిల్లిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పొల్లూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



నల్లగొండలో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ,జెడ్పీటీసీ



చోడవరంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు,కార్యకర్తలు



చింతూరులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అనంతగిరిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ నీలవేణి తదితరులు

గర్భధారణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



లంబసింగి పీహెచ్‌సీలో అవగాహన కల్పిస్తున్న వాసవ్య మహిళామండలి సభ్యులు

చింతపల్లి: మహిళలు గర్భధారణ, ప్రసవానంతర సమయాల్లో తప్పని సరిగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత అన్నారు.మంగళవారం లంబసింగి, తాజంగి పీహెచ్‌సీల పరిధిలో సిబ్బందితో మహిళలు గర్భధారణ, ప్రసవం అనంతరం తీసుకోవలసిన జాగ్రతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణి విధిగా నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రసవానంతరం ఆరు వారాల పాటు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా లంబసింగి, తాజంగి వైద్యాధికారులు దినేష్ కుమార్,భవాని గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు,పోషకాహారం తదితర అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి



కరుదేవపాలెంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారి

రాజవొమ్మంగి: ప్రతి రైతు పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి చక్రధర్ సూచించారు. మండలంలోని చికిలింత పంచాయతీ కరుదేవ పాలెంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలు స్తోంది కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పండిన పంట ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నా, సబ్సిడీపై వరి విత్తనాలు, రసాయన ఎరువులు పొందాలన్నా రైతులు పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం జరిగిన రైతు సదస్సులో ఏవో మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేపట్టాలన్నారు. వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు కావాలనుకునే వారు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్పంచ్ కె.సూరిబాబు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వీఏఏ శశికాంత్, రైతులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన



అన్న సమారాధన నిర్వహిస్తున్న అల్లూరి యూత్ సభ్యులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రం ముంచంగిపుట్టులో సిద్ధి వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. రెండు వేల మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు.ఎన్నడు లేని విధంగా భారీ స్థాయిలో అన్నసమారాధన నిర్వహించడంతో అల్లూరి యూత్ సభ్యులను ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, ఎస్ఐ రామకృష్ణ,వైద్యాధికారులు శిరీష,వివేక్,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ సభ్యులు జె.వి.వి.ఎస్.మూర్తి, ఉదయ్‌కుమార్, సురేష్, మురళీ, శ్రీను, సాయికిరణ్, రవి, కృష్ణ, శ్యామ్, గణపతిరాజు, చంటి, మహేష్, నరేష్, గణేష్, శంకర్, సతీష్, భాగ్య పాల్గొన్నారు.